Hon'ble NGT, NewDelhi Passed an Order in O.P. No: 199/2014 and given the Following Directions:

# JUDGEMENT

PRESENT:

Hon'ble Mr. Justice Swatanter Kumar (Chairperson)

Hon'ble Mr. Justice U.D. Salvi (Judicial Member)

Hon'ble Mr. Bikram Singh Sajwan (Expert Member)

Hon'ble Dr. Ajay Deshpande (Expert Member)

---

Reserved on : 25th October, 2016
Pronounced on : 22nd December, 2016

---

కావున, ఈ నియమాలలో ఏర్పడిన ఖాళీని భర్తీ చేసే విధంగా కూడా, 2016 సంవత్సరపు నియమాలు ప్రభావవంతంగాను మరియు ఖచ్చితంగాను అమలు చేయబడు నిమిత్తమై సమగ్రమైన నిర్దేశాలను జారీ చేయవలసిన అవశ్యకత ఈ ట్రిబ్యునల్‌కు ఏర్పడినది. ఆ విధంగా, పర్యావరణము మరియు ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మేము ఈ క్రింద పేర్కొనబడిన నిర్దేశములను జారీ చేస్తున్నాము

1. ప్రతి రాష్ట్రము మరియు కేంద్ర పాలిత ప్రాంతము కూడా, అన్ని అంశాలలోనూ మరియు ఇంకెంతమాత్రము జాప్యం చేయకుండా 2016 సంవత్సరపు ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్, 2016) అమలు చేయాలి.

2. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ తీర్పు ఉద్ఘోషించబడిన తేది మొదలుకొని నాలుగు వారాల లోపుగా 2016 సంవత్సరపు నియమాలు మరియు ఈ తీర్పులోని నిర్దేశముల ప్రాతిపదికన ఒక కార్యచరణ ప్రణాళికను రూపొందించవలయును. ఇట్టి కార్యచరణ ప్రణాళిక అనునది మొత్తం రాష్ట్రం లోపల వ్యర్థాల నిర్వహణ మరియు డిస్పోజల్‌కు సంబంధించినదై ఉండవలనుయను. చర్యలు ఒక నిర్దిష్టమైన కాల వ్యవధిలోపుగా చేపట్టవలసి ఉండును. 2016 సంవత్సరపు నియమాలకు అనుగుణంగా, ప్రాసెసింగ్ మరియు వ్యర్థాల డిస్పోజల్ నిమిత్తమై ప్లాంటుల స్థాపన మరియు నిర్వహణ మరియు నిర్మాణము చేయవలసి ఉన్నటువంటి ల్యాండ్‌ఫిల్ ప్రదేశముల ఎంపిక మరియు స్పెసిఫికేషన్లు రూపొందిచబడి ఖచ్చితంగా అమలు చేయబడవలయును.

3. 2016 సంవత్సరపు నియమాల నందలి 6(బి), 15 నియమాల ప్రకారం నిర్దిష్టపరచబడిన ఆరు మాసాల కాలము ఇప్పటికే ముగిసినది. దాని ప్రకారం నిర్దిష్టమైన కాల వ్యవధిలోపుగా రాష్ట్ర ప్రభుత్వములు చర్యలు చేపట్టలేకపోయాయి. ఆఖరు అవకాశంగా అట్టి ఆరు మాసాల వ్యవధి 2017 సంవత్సరం జనవరి మాసం 1వ తేదీ నుండి మొదలైనట్లుగా భావించబడుతుంది. ఆ తదుపరి ఈ నిబంధనల అములుకు ఏ రాష్ట్రమునకు కూడా గడువు పొడిగింపు ఉండదు. కాబట్టి రూపొందించబడిన ప్రణాళికలు మరియు కమిటీలచే జారీ చేయబడు నిర్దేశముల అమలుకు సంబంధించి 11(ఎ), 11(ఎఫ్), 15(ఇ) మరియు 22 నియమాల క్రింద నిర్దష్టపరచబడిన ఒక సంవత్సరము గుడువు అనునది 2017 సంవత్సరం జూలై మాసం 1వ తేదీ నుండి ఆరంభం అవుతుంది. దీనికి సంబంధించి కూడా పొడిగింపు ఏమీ ఉండదు.

ఇకమీదట ఏ రాష్ట్రముగాని లేదా కేంద్ర పాలిత ప్రాంతము గాని, పైన పేర్కొనబడినట్లుగా చట్టబద్ధమైన బాధ్యతలను గనుక అమలు చేయకపోయినట్లయితే, అట్టి రాష్ట్రము లేదా కేంద్ర పాలిత ప్రాంతముపై 1986వ సంవత్సరపు పర్యావరణ (పరిరక్షణ) చట్టము నందలి 15వ సెక్షన్ ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. అంతేకాకుండా, అట్టి రాష్ట్రము లేదా కేంద్రపాలిత ప్రాంతము. ఈ ట్రిబ్యునల్‌చే విధించబడు మేరకు, పర్యావరణ నష్టపరిహారమును కూడా చెల్లించవలసి ఉంటుంది. దీనికి అదనంగా, ఈ ట్రిబ్యునల్‌చే జారీ చేయబడిన నియమాలు మరియు ఉత్తర్వుల ఉల్లంఘనకు గాను రాష్ట్ర ప్రభుత్వము / నగర పాలక సంస్థ (అర్బన్ లోకల్ బాడీ) యొక్క సీనియర్ మోస్ట్ ఆఫీసర్-ఇన్-ఛార్జ్‌పై వ్యక్తిగతంగా కూడా చర్యలు తీసుకోవటం జరుగుతంది.

4. ఇకమీదట, ఇంకెంత మాత్రము జాప్యం లేదా అభ్యంతరాలను లేవనెత్తకుండా, కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము, స్థానిక అధికారులు మరియు పౌరులు, 2016 సంవత్సరపు నియమాల ప్రకారం నిర్దిష్టపరచబడిన మేరకు తమ తమ బాధ్యతలను / విధులను నిర్వర్తించవలయును.

5. అన్ని రాష్ట్ర ప్రభుత్వములు, వాటి యొక్క శాఖలు మరియు స్థానిక అధికారులు ఒకరితో మరొకరు పూర్తి సమన్వయము మరియు సహకారంతో వ్యవహరించి రాష్ట్రములో ఉత్పన్నం అయ్యే ఘనవ్యర్థాలు ఖచ్చితంగా, 2016 సంవత్సరపు నియమాలకు అనుగుణంగా ప్రక్రియ చేయబడి డిస్పోజ్ చేయబడు విధంగా తగిన జాగ్రత్తలను తీసుకొనవలయును.

6. ఎక్కడైతే వ్యర్థాల ప్రక్రియ నిమిత్తమై వ్యర్థాల నుండి విద్యుత్తు ఉత్పత్తి చేయు ప్లాంట్ స్థాపించబడుతుందో అట్టి చోట, వ్యర్థాల పరిమాణమునకు సంబంధించి భస్మీకరణ (ఇన్సినరేషన్) గావించటానికి పూర్వవు వ్యర్థాలను సక్రమంగా వేరుచేయటం చేపట్టవలయును.

నియంత్రించటంతో పాటుగా, ప్రాజెక్టు యొక్క ప్రదేశము ఉద్యానవనం రూపంలో సుందరీకరణ చేస్తూ, ఒక హరిత హారం ద్వారా ప్లాంటు ఆవరణమును పరిసరాలనుండి వేరు చేయటం అనునది బఫర్ జోన్ యొక్క ప్రయోజనముగా ఉండవలయును. ఇది సంబంధిత అధికారులచే నిర్ధారించబడవలయును మరియు బఫర్ జోన్ విస్తీర్ణమునకు సంబంధించి నియమాలలో ఏమీ పేర్కొనబడ లేదు. ఏది ఏమైనప్పటికీ దానికి కావలసిన విధి విధానములను అర్బన్ డెవలప్‌మెంట్ మాన్యువల్ కల్పిస్తున్నది. కావున, ఈ నిబంధన నిర్దేశితమైనదే తప్ప తప్పనిసరి కాదు అని మేము ప్రకటిస్తున్నాము.

బఫర్ జోన్ మరియు హరిత హారము ఆవశ్యకమైనవని మరియు వాటి యొక్క విస్తీర్ణము అనునది వ్యక్తిగతంగా ప్రతి కేసుకు అట్టి కేసును బట్టి నిర్ధారించబడవలయును అని మేము నిర్దిష్టము చేస్తున్నాము.

8. నియమము 5 మేరకు నెలకొల్పబడిన కమిటీలు ప్రతి మూడు మాసములు ఒక పర్యాయము సమావేశం కావాలే తప్ప సంవత్సరానికి ఒక పర్యాయము కాదు అని మేము నిర్దేశిస్తున్నాము. సమావేశ తీర్మానములు అంతర్జాలం (పబ్లిక్ డొమైన్) నందు ప్రదర్శించబడవలయును. తీర్మానముల ప్రాతిపదికన నిర్దేశములు అట్టి సమావేశము ముగిసిన వెనువెంటనే సంబంధిత రాష్ట్రాలు, స్థానిక సంస్థలు, శాఖలు మరియు ప్రాజెక్టు ప్రతిపాదకులకు జారీ చేయబడవలయును.

9. అట్టి ప్లాంటు సదరు సదుపాయమునకు 100 కి.మీ. జ్యామితిలో ఉన్నచోటల్లా తమ తమ పరిధిలోని విద్యుత్తు ఉత్పాదన మరియు సిమెంట్ ప్లాంట్‌ల ఇంధనం నిమిత్తమై ఆర్.డి.ఎఫ్.ను ఖరీదు చేసి ఉపయోగించటాన్ని తప్పనిసరి చేస్తూ సంబంధితులందరికీ రాష్ట్ర ప్రభుత్వము స్థానిక అధికారులు నిర్దేశాలను జారీ చేయవలయును.

మరొక మాటలో చెప్పాలంటే, ఆర్.డి.ఎఫ్. వినియోగము నిమిత్తమై ఒక విపణిని సృష్టించటం అనునది రాష్ట్రము, స్థానిక అదికారుల బాధ్యతగా ఉంటుంది. అందుచేత, వ్యర్థాల నుండి విద్యుత్తు ఉత్పాదన చేయు ప్లాంట్‌లలో కూడా వ్యర్థాలు – ఆర్.డి.ఎఫ్.– విద్యుత్తు విధానమునకు ప్రాధాన్యతనివ్వవలయును.

10. బస్మీకరణము (డైరెక్ట్ ఇన్సినరేషన్) ద్వారా వ్యర్థాల నుండి విద్యుత్తును ఉత్పత్తి చేయు ప్లాంట్‌లో, వ్యర్థాలను వేరు చేయుట అనునది తప్పనిసరి మరియు కాంట్రాక్టు యొక్క నియమ నిబంధనలు మరియు షరతులలో భాగమై ఉండవలయును

11. సదుపాయము యొక్క కన్సెషనేయర్ (Concessionaire)/ ఆపరేటర్‌కు చెల్లించబడవలసిన టిప్పింగ్ రుసుము అనునది కేవలం అట్టి కన్సెషనేయర్ / ఆపరేటర్‌కు సరఫారా చేయబడు వ్యర్థాల

పరిమాణమునకు మాత్రమే కాకుండా, ప్లాంటు సమర్ధవంతముగాను మరియు క్రమం తప్పకుండా పనిచేయటానికి కూడా సంబంధించిన అంశము అవుతుంది. వ్యర్థాల లోడ్‌కి సంబంధించిన టిప్పింగ్ రుసుము సందర్భములో సంబంధిత శాఖలు మరియు స్థానిక సంస్థల యొక్క ఆన్‌లైన సిస్టమ్‌నకు కంప్యూటరైజ్డ్ వేయింగ్ యంత్రాలను అనుసంధానించుట తప్పనిసరి చేయవలయును.

12. వ్యర్థాలను నదుపాయము యొక్క కన్సెషనేయర్ / ఆపరేటర్ తనకు తానుగా సేకరించవలసిన సందర్భంలో, సోర్సు (ఉత్పత్తి అయ్యే చోటు) / కలెక్షన్ పాయింట్ (సేకరించు స్థలము) వద్దనే నిష్క్రియమైన మరియు సీ అండ్ డి (Construction & Demolition) వేరు చేసి నియమాలకు అనుగుణంగా అట్టి వ్యర్థాలను గుర్తించబడిన ప్రాంతాలకు రవాణా చేయుట అనునది అట్టి వ్యక్తి యొక్క బాధ్యతగా ఉండవలయును.

13. ల్యాండ్ ఫిల్ సైట్‌లు, ఉత్తర్వును ఉద్ఘోషించిన తేదీ నుండి మొదలుకొని ఆరు మాసముల లోపుగా జీవ ఎరంగా స్థిరీకరణ (బయో – స్టెబిలైజేషన్) చేయబడవలయును. విండ్‌రోస్‌ను క్రమం తప్పకుండా మళ్ళించవలయును. ల్యాండ్‌ఫిల్ సైట్‌ల వద్ద, మురుగు ఏర్పడకుండాను మరియు మిథేన్ ఉత్పన్నం కాకుండా ప్రతి జాగ్రత్త చర్యను చేపట్టవలయును. స్థిరీకరించబడిన వ్యర్థాలను కంపోస్టింగ్ చేసి తదనంతరం దానిని ఆర్గానిక్ ఎరువుగా ఉపయోగించవలయును.

14. ల్యాండ్‌ఫిల్‌లను ముఖ్యంగా కేవలం నిష్క్రియమైన వ్యర్థాలను మరియు రిజెక్ట్‌లను నిక్షేపం చేయుటకు మాత్రమే ఉపయోగించవలయును. ఏది ఏమైనప్పటికీ, ఒకవేళ అధికారులు గనుక ఉత్తమమైన మరియు చెల్లుబాటు కాగల కారణాల కొరకు ల్యాండ్‌ఫిల్‌ను ఉపయోగించవలసి వచ్చినట్లయితే, అటువంటి ల్యాండ్‌ఫిల్‌ల వద్ద నిక్షేపం చేయు వ్యర్థాలను (నిష్క్రియమైనవి కాకుండా) వేరు చేసి, నిబంధన 12 ప్రకారం హ్యాండిల్ చేయవలయును.

15. జీవ అధోకరణం చెందని (నాన్-బయోడిగ్రేడబుల్) వ్యర్థాలు మరియు రీసైకిల్ చేయుటకు వీలులేని ప్లాస్టిక్‌ను ల్యాండ్‌ఫిల్ సైట్‌ల నుండి వేరు చేసి, దేశం అంతటా అన్ని రోడ్డు ప్రాజెక్టులలోనూ రహదారుల నిర్మాణము కొరకు మరియు గట్ల కొరకు ఉపయోగించవలయును. ఈ మేరకు, నదుపాయం యొక్క కన్సెషనేయర్ (Concessionaire) / అపరేటర్‌కు పనిని అవార్డు చేయు కాంట్రాక్టులో నిర్దిష్టముగా ఒక నిబంధనను చేర్చవలయును.

16. ఫ్లూరోసెంట్ ట్యూబ్‌లు, బల్బులు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సిరెంజ్, గడువు ముగిసిన మందులు మరియు తత్సంబంధిత ఇతర వస్తువులు వంటి గృహ సంబంధమైన హానికారక వ్యర్థాలను సేకరించుటకు లేదా అటువంటి వాటిని ఆయా ప్రాంతాల ప్రజలు డిపాజిట్ చేయుటకు వీలు కల్పిస్తూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని ప్రతి కాలనీలోనూ తగినంత సంఖ్యలో కేంద్రాలను ఏర్పాటు

చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వము, స్థానిక సంస్థలు, సంబంధిత రాష్ట్రాల కాలుష్య నియంత్రణ మండలులు, కేంద్ర పాలిత ప్రాంతాల కాలుష్య నియంత్రణ కమిటీలు విస్తరించబడిన ఉత్పత్తిదారుని బాధ్యతలను నిర్వర్తించటమో లేదా నిర్వర్తింపచేయటమో చేయాలి. ఆ విధంగా ఆయా కేంద్రాలచే సేకరించబడు హానికారక వ్యర్థాలను సాధ్యమైన చోట్ల రీసైక్లింగ్‌కు పంపబడాలి. వాటిలో శేషించిన వాటిని హానికారక వ్యర్థాల డిస్పోజల్ ఫ్యాక్టరీకి రవాణా చేయవలయును.

17. లఘుకాలిక మన్నిక కలిగిన పి.వి.సి. (PVC) ని మరియు క్లోరినేటెడ్ ప్లాస్టిక్‌లను, బహిష్కరించుటకు సంబంధించి, వీలైనంత త్వరలో, అయితే ఎటువంటి సందర్భములోనూ ఈ తీర్పు ఉద్ఘోషించబడిన తేదీ మొదలుకొని ఆరు మాసల వ్యవధికి మించకుండా తగిన ఆదేశాలను జారీ చేయవలసినదిగా పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారిని మరియు రాష్ట్ర ప్రభుత్వాలను మేము ఆదేసిస్తున్నాము.

18. ఈ తీర్పులో జారీ చేయబడిన నిర్దేశాలు మరియు ఉత్తర్వులు ప్రస్తుతం ఉనికిలో ఉన్న ఏవేని కాంట్రాక్ట్‌లపై ఎటువంటి ప్రభావం చూపవు. ఏది ఏమైనప్పటికీ, వ్యర్థాల నిర్వహణ మరియు డిస్పోజల్‌కి సంబంధించి కాంట్రాక్టు యొక్క పార్టీలను, పరస్పర అంగీకారం ద్వారా, తమ ప్రదర్శనను మరియు హక్కుల బాధ్యతలను ట్రిబ్యునల్ యొక్క ఈ తీర్పు మరియు 2016 సంవత్సరపు నియమావళికి అనుగుణంగా తీసుకురావలసినదిగా మేము ఇప్పటికీ ఆదేశిస్తున్నాము. ఏది ఏమైనప్పటికీ, ఇంకనూ ప్రక్రియ దశలో ఉన్న నదుపాయము యొక్క యావన్మంది కన్సెషనేయర్లు (Concessionaire)/ ఆపరేటర్లకు ఈ తీర్పు మరియు 2016 సంవత్సరపు నియమావళి పూర్తిగాను మరియు సమగ్రముగాను వర్తిస్తుంది.

19. ల్యాండ్‌ఫిల్ సైట్‌లతో సహా భూములపై వ్యర్థాలను బహిరంగంగా మండించటంపై పూర్తి నిషేధము ఉండాలని మేము నిర్దిష్టముగా ఆదేశిస్తున్నాము. అటువంటి ప్రతి తప్పిదము సంఘటనకు, ఉల్లంఘించిన వ్యక్తులు, ప్రాజెక్టు ప్రతిపాదకులు, కన్సెషనేయర్లు, నగర పాలక సంస్థలు (ULB) సహా, అట్టి విధమైన మండించుటకు బాధ్యులైన ప్రతి వ్యక్తి కూడా ఏదో కొద్దిపాటి మండింపు సందర్భములో అయితే రూ. 5,000/- లు (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రము) మరియు అట్టి మండించటం అనునది భారీగా చేసినట్లయితే రూ. 25,000/- (అక్షరాల ఇరువది అయిదు వేల రూపాయలు మాత్రము) పర్యావరణ నష్టపరిహారముగా చెల్లించవలసి ఉంటుంది. పర్యావరణ నష్టపరిహారమును చట్టము ప్రకారం తత్సంబంధిత అధారిటీ వారిచే భూమి శిస్తు బకాయిల మాదిరిగా వసూలు చేయబడవలయును.

20. అన్ని స్థానిక సంస్థలు, కన్సెషనేయర్, నదుపాయం యొక్క ఆపరేటర్లు తమ యొక్క ప్లాంటు పనితీరుకు సంబంధించిన మరియు అది నిర్దిష్టపరచబడిన ప్రాతిపదికలకు కట్టుబడి ఉంటూ ఉన్న

వివరాలను తమ తమ వెబ్ సైట్ (Website)లపై ప్రదర్శించు బాధ్యత కలిగి ఉండవలయును. ఈ వివరాలన్నీ అంతర్జాలం (పబ్లిక్ డొమైన్)లో ప్రదర్శించబడవలయును మరియు ఒకవేళ ప్లాంట్ గనుక నిర్దిష్టమైన ప్రాతిపదిక ప్రకారం నిర్వహించబడకుండా ఉన్నట్లయితే అందుకు సంబంధించి ఎవరైనా సరే అథారిటీ వారిని సంప్రదించుటకు అధికారము కలిగి ఉండవలయును.

21. అటువంటి మండించు (Burning) సంఘటనలను పర్యవేక్షించటం ద్వారా సర్వే మరియు పరిశోధన చేసి, అటువంటి అక్రమ మరియు అనధీకృత వ్యర్థాల భస్మీకరణ కారణంగా ఏ రకమైన కాలుష్యాలు బహిర్గతం అయ్యాయో అట్టి వివరాలతో కూడిన నివేదికను ట్రిబ్యునల్‌కు సమర్పించవలసినదిగా సి.పి.సి.బి. మరియు సంబంధిత రాష్ట్ర మండలులను మేము ఆదేశిస్తున్నాము.

22. "కుద్రత్ సంధు వెర్సస్ ఎన్.సి.టి. ప్రభుత్వం మరియు ఇతరులు" అన్న ఓ.ఎ. నెం. 281 ఆఫ్ 2016 లో ఈ ట్రిబ్యునల్‌చే జారీ చేయబడిన తీర్పులో పేర్కొనబడిన నిర్దేశములు ఈ తీర్పునకు "ముట్యాటిస్ మ్యుటాండిస్"గా వర్తిస్తాయి మరియు ఫలస్వరూపంగా మొత్తం దేశం అంతటా ఉన్న యావన్మంది స్టేక్‌హోల్డర్స్ (Stack Holders) కు వర్తిస్తాయి.

23. దేశం అంతటా కూడా 2016 సంవత్సరపు నియమావళిని మరియు ఈ తీర్పులో పేర్కొనబడిన నిర్దేశాలను అమలు చేయుటలో విఫలం అయ్యే ఏదేని రాష్ట్రము / కేంద్ర పాలిత ప్రాంతము స్థానిక సంస్థలు, కన్సెషనేయర్లు, సదుపాయల ఆపరేటర్లు లేదా ఎవరేని స్టేక్‌హోల్డర్, వ్యర్థాల ఉత్పత్తిదారులు లేదా ఎవరేని వ్యక్తి, 1986 వ సంవత్సరపు పర్యావరణ (పరిరక్షణ) చట్టము నందలి 15వ సెక్షన్ ప్రకారము పీనల్ చర్యకు మరియు ట్రిబ్యునల్‌చే నిర్ధారించబడు మేరకు 2010 సంవత్సరపు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టమునందలి 15 మరియు 17 వ సెక్షన్ల ప్రకారం పర్యావరణ నష్టపరిహారము చెల్లింపునకు బాధ్యులు అయ్యోదరు.

24. అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి, వ్యర్థాల ప్రక్రియ గురించి, మరియు నియమాలు మరియు ఈ తీర్పు ప్రకారం జనబహుళ్యము యొక్క, పబ్లిక్ అథారిటీల యొక్క, కన్సెషనేయర్స్ యొక్క మరియు సదుపాయం ఆపరేటర్ల యొక్క బాధ్యతల గురించి ప్రజలలో అవగాహనను తీసుకువచ్చుటకై అన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వము / కేంద్ర పాలిత పాంతము, పబ్లిక్ అథారిటీలు, కన్సెషనేయర్లు / ఆపరేటర్లు చేపట్టవలయును. అట్టి ప్రయోజనం నిమిత్తమై ప్రజా అవగాహన కార్యక్రమాలను వారు క్రమం తప్పకుండా నిర్వహించాలి. ఈ కార్యక్రమము సంబంధిత రాష్ట్రములు / కేంద్రపాలిత ప్రాంతములు / జిల్లాలోని స్థానిక భాషలలో నిర్వహించబడవలయును.

25. నియమాలు కేవలం ల్యాండ్‌ఫిల్ సైట్ (Land Fill)ను మాత్రమే తప్ప డంపిగ్ సైట్ (Dumping Site) ను గుర్తించవు అన్న వాస్తవాన్ని జ్ఞప్తియందుంచుకొంటూ ఈ దిశగా సక్రమమమైన చర్యలను సంబంధిత అధికారులు తీసుకోవాలని మేము ఆశిస్తున్నాము.

26. ఈ తీర్పులోని నిర్దేశాలను మరియు 2016 సంవత్సరపు నియమావళిలో పేర్కొనబడిన బాధ్యతలను స్థానిక భాషలలో ముద్రించి సర్క్యులేట్ చేయాలని కూడా మేము ఆదేశిస్తున్నాము.

27. రాష్ట్రంలోని ప్రతి అడ్వైజరీ కమిటీ, ఈ నిర్దేశాలను మరియు 2016 సంవత్సరపు నియమావళిని సక్రమంగా అమలు చేయు నిమిత్తమై మానిటరింగ్ (పర్యవేక్షణ) కమిటీగా కూడా వ్యవహరించవలయును.

28. ఈ తీర్పు యొక్క ప్రతిని యావన్మంది ప్రధాన కార్యదర్శులు / రాష్ట్రాల / కేంద్ర పాలిత ప్రాంతాల అడ్వైజర్లకు ట్రిబ్యునల్ యొక్క రిజిస్ట్రీ ద్వారా సర్క్యులేట్ చేయబడవలయును. ఈ తీర్పులో పేర్కొనబడిన నిర్దేశాలను అమలు చేయుటకై వెనువెంటనే చర్యలను చేపట్టి, వారికి ఈ తీర్పు ప్రతి ముట్టిన తేదీ మొదలుకొని ఒక మాసము లోపుగా దీనిని అమలు చేయుటకు సంబంధించిన నివేదికను ట్రిబ్యునల్‌కు దాఖలు చేయవలసినదిగా అట్టి అధికారులను మేము ఇందుమూలముగా ఆదేశిస్తున్నాము.

పై నిర్దేశాలతో, ఈ అప్లికేషన్ మరియు అన్న ఇతర మిసిలేనియస్ అప్లికేషన్లు, ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేకుండా డిస్పోజ్ చేయబడినట్లుగా భావించబడవలయును.

స్వతంతర్ కుమార్
ఛైర్‌పర్సన్

యు.డి. సాల్వి
జ్యుడీషియల్ మెంబర్

బిక్రమ్ సింగ్ సాజ్వాన్
ఎక్స్‌పర్ట్ మెంబర్

అజయ్ దేశ్‌పాండే
ఎక్స్‌పర్ట్ మెంబర్

కొత్త ఢిల్లీ
22 డిసెంబర్, 2016

SRI VENKATESHA
TRANSLATION CENTER
Hotel Annapurna Complex,
Nampally Station Road, Hyd-01
Ph: 040-42014991